యనమలను కలిసిన కిమిడి రామకృష్ణనాయుడు బృందం

- రంగంలోకి దిగిన రామకృష్ణనాయుడుతో పాటు తనయుడు వినయ్‌కుమార్
- మాజీ మంత్రి స్పీకర్ ప్రతిభభారతికే మా మద్దతు

విశాలాంధ్ర-రేగిడి : మాజీ స్పీకర్, మంత్రి కావల ప్రతిభా భారతికే రేగిడి ఆమదాలవలస మండలం టీడీపీ కేడర్ అంతా మద్దతు ఉంటుందని కిమిడి కృష్ణంనాయుడు బృందం అంతా కలిసి తనయుడు వినయ్‌కుమార్ నాయకత్వంలో టిడిపి క్యాడరంతా కలిసి మూకుమ్మడిగా ఆదివారం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర టిడిపి పరిశీలకులు యనమల రామకృష్ణుడుకు ఈయనతోపాటు ఎంపీ కింజ రాపు రామ్మోహన్‌నాయుడుకి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన ఆయన ముందుగా ఆయన అరసవిల్లి సూర్య నారాయణ స్వామివారిని దర్శించు కుని అనంతరం మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి నివాసంలో రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న 2024 సార్వత్రిక శాసనసభ ఎన్నికల్లో రాజం నియోజకవర్గం టికెట్టు కావల ప్రతిభాభారతికే ఖరారు చేయాలని వారంతా మూకుమ్మడిగా విజ్ఞప్తి చేశారు. టిడిపి పూర్వ వైభవం తెచ్చేందుకు సమిష్టి కృషితో సైనికుల పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈవిషయంపై యన మల రామకృష్ణుడు మాట్లాడుతూ టిడిపి అధినేత మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడుకు వివరిస్తా నని తెలిపారు. ఈయన కలిసిన వారిలో రేగిడి టిడిపి నాయకులు టెంటు కృష్ణ, టంకాల గోవిందరావు, గాదం రామ్మూర్తి, లావేటి సత్యనారాయణ, గేదెల అప్పల నాయుడు, శ్రీధర్, ఆదినారాయణ, దొరగారు, కర్నేని మహేష్, అంబఖండీ టిడిపి నాయకులు, బెవర రాంబాబు, కొమ్ము శ్రీరాములు, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నివేదిక వచ్చాక చర్యలు

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేశల అప్పారావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి క్యాంపస్ లో విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలపై స్పష్టమైన నివేదిక వచ్చే బాధ్యత చర్యలు ఉంటాయని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేశల అప్పారావు అన్నారు. ఇక్కడి క్యాంపస్ ను ఆదివారం ఆయన సందర్శించారు అస్వస్థతకు గురైన విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యానికి గురైన విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలను ఆరా తీశారు. హాస్టల్ గదులను, డార్మెంటరీ, స్టోర్ రూమ్ ఆయన పరిశీలించారు. స్టోర్ లో కొన్ని ఆహార దినుసులు నాణ్యమైనవి కాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి మెస్ నిర్వహణ భోజన వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాంపస్ లో సుమారు 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఆహారం కలుషితమైందా ? లేదా నీటి కాలుష్యం వల్ల విద్యార్థుల స్వస్థతకు గురయ్యారా? అన్న విషయాన్ని తేల్చేందుకు

శాంపిల్స్ ను లేబ్ కు పంపించారన్నారు. వీటి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు. విద్యార్థులకు చదువు, ఆరోగ్యం, భోజనం తదితర విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యం కుదుటపడే వరకు వారం రోజులు పాటు వైద్య శిబిరాన్ని కొనసాగించాలన్నారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి చైర్మన్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీఐజీ యాజమాన్యం దుశ్చర్యలపై రైతులు ఆందోళన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం దండుగోపాపురం గ్రామంలో గెయిల్ ఇండియా గ్యాస్ యాజమాన్యం దుశ్చర్యలు పై, రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ పైపు లైన్ ఏర్పాటు చేసేందుకు, రైతులకు తెలియకుండా, రైతులు అనుమతి లేకుండా, పచ్చని పంటపొలాలు లో నుంచి, ఆరు అడుగులు వెడల్పు, కిలోమీటర్ పొడవునా, పంటలు ధ్వంసం చేసారని, సంతబొమ్మాళి మండలం వైస్ ఎంపిపి ప్రతినిధి పొందల రామకృష్ణ, సర్పంచ్ అశోక్ చక్రవర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ మార్పు నాగభూషణరావు తో పాటు రైతులు తెలిపారు. సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఇతర అధికారులు అనుమతి ఉందా లేదా కనీసం తెలియదని, ఎవరికి తెలియకుండా, అలా పంటలు ధ్వంసం చేసి, హడావుడిగా చేయటంలో అంతర్యం ఏమిటో తెలియదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంత ఆదరా బాధరగా గెయిల్ ఇండియా గ్యాస్ యాజమాన్యం చేస్తున్న వెనుక ఎవరి హస్తం ఉందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సంబంధించిన యాజమాన్యం వచ్చి రైతులు పంటపొలాలు ధ్వంసం చేసినందుకు, సమాధానం చెపోయాలని వారు డిమాండ్ చేశారు.

వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి

- నవరత్నాలతో మయచేస్తూ పబ్బం గడుపుతున్న ప్రభుత్వం
- మాజీ రాష్ట్ర మంత్రి యలమల రామకృష్ణుడు

విశాలాంధ్ర -శ్రీకాకుళం కలెక్టరేట్ : మూడున్నర సంవత్సరాల వైసిపి ప్రభుత్వం లో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నవరత్నాల పేరుతో ప్రజలను ఏ మార్చారని, మాయ చేశారన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చేక నవరత్నాలు పోయి నవమార్గాల ద్వారా నగదు సంపాదనలో పాలనను మరిచిపోయారని ఆరోపించారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కాలని చూడడం జగన్ ప్రధాన ఎజెండాగా మార్చుకున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు నాయకులపై ఉందన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు

రామ్మోహన్‌నాయుడు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభభారతి, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు ఆమదాలవలస మాజీ శాసనసభ్యులు కూన రవికుమార్, నరసన్నపేట మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం మాజీ శాసన సభ్యులు గుండా అప్పలసూర్యనారాయణ, మాజీ శాసనసభ్యులు లక్ష్మీదేవి, పలాస తెదేపా ఇంచార్జి గౌతు శిరీష, పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ కలమట వెంకటరమణ, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి పిరికట్ల విట్టల్. కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్ రాష్ట్ర, జిల్లా కమిటీ, మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాదయాత్రకు ఐదేళ్లు

విశాలాంధ్ర-కొత్తూరు: వైస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన మహా పాద యాత్ర కు ఐదేళ్లు నిండిన సందర్భంగా ఆదివారం కొత్తూరు లో ఏబీ రోడ్ పక్కన గల వైఎస్ .రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కొత్తూరు వైసిపి నాయకులు పూ మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు, ఎఎంసి చైర్మన్ గోగుల మాధవి, ప్రతినిధి గోగుల వర ప్రసాద్ నాయుడు లు మాట్లాడుతూ పేదలు, రైతులు, మధ్య తరగతి ప్రజల కష్టాలను కాళ్ళరా చూసిన జగన్మోహన్ రెడ్డి అధికారాం లోకి వచ్చి ఆ అనుభవాలతో సమాజంలో ని అన్ని వర్గాలకు మేలు చేసే పరిపాలన అందజేస్తున్నారని అన్నారు. ఈ సుపరిపాలన కు స్ఫూర్తి ప్రదాత దివంగత మహా నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని అందుకే ఈరోజు వైస్సార్ శ్రేణులు వైస్సార్ విగ్రహాలకు పూలమలలువేసి నివాళులు అర్పిస్తున్నట్లు గోగుల అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, ప్రతినిధి పడాల లక్ష్మణరావు, కొత్తూరు- 2 ఎంపీటీసీ గండివలస రత్న కుమారి, ప్రాతినిధి గండివలస ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా చెత్త సేకరణ కేంద్రం

విశాలాంధ్ర-జలుమూరు: మండలంలోని చల్లవానిపేట గ్రామపంచాయతీలో నిర్మించిన చెత్త సేకరణ కేంద్రం నిరుపయోగంగా ఉంది . పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సేకరించిన చెత్తను చెత్త సేకరణ కేంద్రానికి తరలించి చెత్త నుంచి సంపద తయారీ ప్రక్రియను నిర్వహించాల్సి ఉంటుంది . అయితే ఈ పంచాయతీలో సేకరించిన చెత్తను రోడ్డుపక్కన పడేయడంతో జలుమూరు వెళ్ళే రోడ్డు పక్కన నిర్మించిన షేడ్ నిరుపయోగంగా ఉంది.

కొనుగోలు చేసి మోసపోవద్దు : తహశీల్దార్

విశాలాంధ్ర -వలాస: వివాదాస్పదమైన గోల్డేన్ ల్యాండ్ సంస్థకు చెందిన భూము లను కొనుగోలు చేసి మోసపొవద్దని పలాస తహ శీల్దార్ మధుసూధనరావు అన్నారు. విశాలాంధ్రలో వివాదాస్పదమవుతున్న గోల్డేన్ ల్యాండ్ భూములు వార్తపై తహశీల్దార్ స్పందించారు. గోల్డేన్ ల్యాండ్ సంస్థ ఖాతాదారుల నుంచి వసూలు చేసి రైతుల వద్ద భూములను ప్రజల సొమ్ముతో కొనుగోలుచేసి ఖాతాదారులకు డబ్బులు చెల్లించకుండానే భూములను సంస్థకు చెందివిగా గుర్తించాలంటూ గత ఏడాది రెవిన్యూ శాఖకు ధర ఖాస్తు చేశారు. అయితే రెవిన్యూ శాఖ ఇంతవరకు ఆ ధరఖాస్తును పరిశీలించదానికి సానుకూలత కనిపించలేదు. వాటిపై సిబిఐ కేసు ఉండడంతో వారి నుంచి క్లీయరెన్సు వచ్చిన తరువాతే భూములకు సంబంధించి ఒక క్లారిటీ వస్తుందని సమాచారం. గోల్డేన్ ల్యాండ్ సంస్థ భూములను పలాస కాశీబుగ్గకు చెందిన కొంతమంది తప్పుడు ధృవపత్రాలతో కొనుగోలుచేసి ప్లాట్లువేసి అమ్మేందుకు సిద్దపడు తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ రైతుల పేరున భూములు ఉండడం సంస్థ పేరున రెవిన్యూ రికార్డుల్లో లేకపోవడం తో భవిష్యత్‌లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసే వారు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనిపై రెవిన్యూ అధికారులు ఎలా వ్యవహరిస్తారోనని ఖాతాదారులు ఎదురుస్తున్నారు.

నేడు మణిగలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-భామిని : మండలంలో సోమవారం బొడ్డగూడ గ్రామ సచివాలయం పరిధిలో వున్న మణిగ గ్రామ పంచాయతీ నుండి గడప గడపకు-మన ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు విశ్వాసరాయి కళావతి పాల్గొనున్నట్లు ఎం.పి.డి.వో గోర్లే కృష్ణారావు తెలిపారు. ఈకార్యక్రమానికి వైసీపీ నాయకులు, తదితరులు హాజరు కావాలని కోరారు.

దళితుల పోరాటానికి సీపీఐ అండ

సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-జలుమూరు : మండలం, కొత్తూరు గ్రామ దళితుల సమస్యల పట్ల డీహెచ్‌పీఎస్ చేస్తున్న పోరాటం ఆదర్శనీయమని, మీ పోరాటానికి సీపీఐ పూర్తి సహకారం ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కొత్తూరు దళితులకు హామీ ఇచ్చారు. కొత్తూరు గ్రామంలో గత కొన్ని రోజులుగా దళితులు చేస్తున్న పోరాటం అక్కడున్న భూసమస్యలను పరిశీలించేందుకు సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి ఆదివారం ఆ గ్రామాన్ని పరిశీలించి ఆ గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటినా నేటికీ దళితుల పట్ల వివక్షత కొనసాగడం బాధాకరమని, బడుగు, బలహీనవర్గాల అభ్యున్న తికి సీపీఐ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని, కొత్తూరు గ్రామ

దళితుల సమస్య పరిష్కారం అయ్యే వరకు సీపీఐ పార్టీవారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆ గ్రామస్థులకు హామీ ఇచ్చారు. వీరితోపాటు డీహెచ్‌పీఎస్ జామాన రామారావు, బలగ రామారావు, జె.రమణయ్య, జె.రాజప్పడు, జె.కృష్ణారావు, జి.ఆదిలక్ష్మి, జె.చిన్నమ్మడు, జె.లక్ష్మి, భూపతిఅప్పయ్య, పెంట లక్ష్మీదేవి, కళ్యాణ శిమ్మయ్య, కె. రామ్మూర్తి, బి. శ్రీరాములు పెద్దఎత్తున బాధిత గ్రామస్థులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాసంకల్పానికి ఐదేళ్లు : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో శపదం పూని నిర్వహించిన మహా సంకల్ప పాదయాత్ర నేటికి సరిగ్గా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమదాలవలస బ్రిడ్జి డౌన్లో వైయస్సార్ కూడలిలో ఉన్న డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శాసనసభాపతి తమ్మినేని సీతారాం. అనంతరం నాయకులు కార్యకర్తలు కేకును కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు సమతూకములో ఈనాడు ముందుకు నడిపిస్తున్న ప్రజా రంజకడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని స్పీకర్ తమ్మినేని కొనియాడారు. సామాన్యుడి ఇంటి ముందుకు ప్రభుత్వపాలన తీసుకొచ్చి ప్రజాపాలన అందిస్తున్నారని ఆయన అన్నారు. భారతదేశ తెలుగుజాతి గర్వపడే విధంగా పాలన అందిస్తున్నారని పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల మద్దతునిచ్చి మరింత ధైర్యాన్ని ఆయనకు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు, దుంపల చిరంజీవి,అల్లంశెట్టి ఉమ మహేశ్వరరావు, బోర చిన్నమనాయుడు, కుసుమంచి శ్యాం ప్రసాద్, బొడ్డేపల్లి రాజు, బొడ్డేపల్లి రమణమూర్తి, సాధు కామేశ్వరరావు, మామిడి రమేష్ కుమార్, మామిడి ప్రభాకర్ కూన రామకృష్ణ, సంపత్ రావు రామారావు, మెట్ట జోగారావు బి కోటేశ్వరరావు, పొదిలాపు తిరుపతి, మెట్ట చక్రధర్ రావు తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

ఐజేయు జాతీయ ప్రత్యేక ఆహ్వానితులు నల్లి ధర్మారావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రజలకు, పాలకులకు అనుసంధానకర్తలుగా ఉన్న జర్నలిస్ట్ లకు భరోసా కరువైందని, జర్నలిస్ట్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలకు పరిష్కారం మార్గం దొరికే వరకు పోరాడుదామని, ఐజేయు జాతీయ ప్రత్యేక ఆహ్వానితులు నల్లి ధర్మారావు అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతిభవన్‌లో ఏపీయుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధర్మారావు మాట్లాడుతూ ప్రధానంగా జర్నలిస్ట్‌లు అక్రిడేషన్ విషయంలో ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో చాలా మంది అక్రిడేషన్‌లు పొందలేకపోయారని, చిన్న పత్రికల పరిస్థితి మరింత ఆగమ్యగోచరంగా తయారైందన్నారు. జర్నలిస్ట్‌లకు పాలకులు ఇచ్చిన

హామీలు కూడా ఇప్పటివరకు నెరవేరలేదని, కరోనాకు బలైన జర్నలిస్ట్ కుటుంబాలను ఆదుకోలేదని, వెంటనే కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్‌లకు ఎక్స్‌గ్రేషియా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, జర్నలిస్ట్‌లు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల వివిధ రూపాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్దామన్నారు. చెన్నైలో జరిగిన ఐజేయు జాతీయ కౌన్సిల్ సమావేశంలోని నిర్ణయాలను ఈసమావేశంలో సభ్యులకు వివరించారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్‌వీ సత్యప్రసాద్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా ఎస్వీ వేణుగోపాలా చార్యులను నియమించారు. ఏపీయుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు సీహెచ్ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎన్. ఈశ్వరరావు, ఏపీయుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూన పాపారావు, ఇస్మఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నర్సింహులు, ఏపీయుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శి డి. మహారాణ, జిల్లా నలుమూలల నుంచి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్న జగన్

మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : సీఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఐదేళ్ల క్రితం చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నారని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం కాన్పుబుగ్గ సంతమైదానంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్ప యాత్ర మొదలు పెట్టి ఐదేళ్లు పూర్తి చేసుకోవడంతో నేడు దానికి సంఘీభావం తెలియజేస్తున్నామని అన్నారు. జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఏఏ హామీలు ఇచ్చారో వై.ఎస్.జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత వందశాతం హామీలు నెరవేర్చారని అన్నారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపాల్టీ వైస్‌చైర్మన్లు బొర బుజ్జి, మీసాల సురేష్‌బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దువ్వీరు భవానీ శంకర్, కౌన్సిలర్ శ్రీనివాసరావు, శంకర్ పండా, హనుమంతు వెంకటరావులు పాల్గొన్నారు.

మందసలో: జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నారని ఎంపిపి డొక్కర దానయ్య అన్నారు. వై.ఎస్.జగన్మోహనరెడ్డి 3648 కిలో మీటర్లు చేపట్టిన పాదయాత్ర చేపట్టి ఐదేళ్లు అయిన సందర్భంగా రట్టి, బైరిసారంగపురం, ఉమాగిరి, బుడారిసింగి గ్రామాల్లో గల వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి అయిన తరువాత జగన్మోహనరెడ్డి నెరవేరుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఢిల్లీశ్వరరావు, సర్పంచ్ సింహాద్రి, హరిక్రిష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : జగన్మోహనరెడ్డి తన పాదయాత్ర లోనే వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలకు శ్రీకారం చుట్టారని ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి అన్నారు. ఈ పాదయాత్రకు ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం అక్కుపల్లిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాదయాత్ర దారి పొడవునా ప్రజల కష్టాలను దగ్గరుండి చూసి వారి ఆకాంక్షలకు అనుగుణంగా వైఎస్ జగన్మోహనరెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజాసంక్షేమం కోసం జగన్మోహనరెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైస్ ఎంపిపి తమ్మినాన శాంతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశవరావు, అక్కుపల్లి ఉపసర్పంచ్ కోడ సోమేశ్వరరావు, అప్పారావు, ఢిల్లీ, రాజారావు, యంపల్ల యోగి, విద్యాసాగర్, జోగారావులు పాల్గొన్నారు.

ఎస్ఐ రమణ కుటుంబాన్ని పరామర్శించిన గురునాధ్‌యాదవ్



విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం సోమనాధపురం గ్రామానికి చెందిన ఎస్ఐ బొడ్డాపు రమణ ఇటీవల తెలంగాణలో అనుమానస్పదంగా మృతిచెందడంతో ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు రాష్ట్ర యాదవ సంఘ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు జి. గురునాధ్ యాదవ్ పరామర్శించి రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలుఆర్పించారు. రమణమృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని తల్లిదండ్రులకు ఓదార్చారు. కుటుంబానికి అండగాఉంటానని ఎలాంటి సహాయం కావాలన్న తనకు సంప్రదించాలని గురునాధ్ యాదవ్ రమణ కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయనతో పాటు ఎంపీటీసీ బొడ్డు చెంచులు, నీలంపేట ఉప సర్పంచ్ డి. సింహాయ్య, గేదెల నాన్నారావు , బొమ్మాళి సురేష్, బొల్ల శ్రీను, పలువురు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

బొడ్డపాడు మహిళపై దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- దాడిలో పాల్గొన్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి
- మానవహక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.జగన్నాథం

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: బొడ్డపాడు మహిళలపై జరిగిన దాడికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని మానవ హక్కుల వేదిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.జగన్నాథం అన్నారు. ఇటీవల మహిళలపై అధికార పార్టీ నాయకులు దాడిని సంఘటను మానవ హక్కుల వేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇటీవల పలాస మండలం బొడ్డపాడులో జరిగిన భూ వివాదంలో మహిళలపై దాడి జరిగిన నేపథ్యంలో మానవహక్కుల వేదిక నాయకులు, ప్రజాసంఘాల నాయకుల ఆదివారం గరుడభద్ర పాఠశాల ఆవరణలో బాధిత మహిళలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాధం, స్థానిక మహిళలతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మహిళలపై దాడిలో పాల్గొన్న అధికారులకు వెంటనే సస్పెండ్, అరెస్టు చేయాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందిస్తామన్నారు. భూమి హక్కులదారులకు పరిహారం చెల్లించకుండా అధికారులు భూములు స్వాధీనం చేసుకోవడం మానవ ప్రాథమిక హక్కులను భంగం కలిగించమేనని అన్నారు. ఈ సమస్యలను మానవ హక్కుల వేదిక ద్వారా



ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కోర్టులో స్టే తెచ్చుకున్న భూములను బలవంతంగా ఏ విధంగా లాక్కుంటారని, బొడ్డపాడు పరిధిలో జగనన్న కాలనీ కోసం 150 ఎకరాలు సేకరణలో 10శాతం కమిషన్ స్థానిక నాయకులు తీసుకున్నట్లు స్థానిక ప్రజలు చెప్పారని, ఇలాంటి అవినీతి కారణంగా ప్రజల నుంచి వైసీపీ దూరమవుతుందని ఆయన అన్నారు. బాధితులకు న్యాయం కోసం ఒక కమిటీ ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని ఆయన అఅన్నారు. బొడ్డపాడు లాంటి చైతన్య గ్రామంలో మహిళలపై దాడులు జరగడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఆయనతో పాటు మాధవరావు, గణపతి, పురుషోత్తం, బి.వాసుదేవరావు, మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచన, కె.ఢిల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించిన అధికారులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండలకేంద్రంలో గల మంచాలపేటకు (పెద్దచెరువు) వెళ్ళిన రోడ్డుపక్కన, అలాగే కోటబొమ్మాళి నుంచి లఖందిడ్డి వెళ్లే రోడ్డు మార్గంలో గ్రామాల్లో సేకరించిన చెత్తను వేయటంతో భరించలేని దుర్గంధం వెదజల్లుతోందని వాహనచోదకులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ఆదివారం విశాలాంధ్రలో చెత్తంతా రోడ్డువక్కనే అనే శీర్షిక ప్రచురితం కావటంతో స్థానిక మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్ర కుమార్ స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆర్. యోగేశ్వర రావుకు తెలియజేయటంతో ఆయన వెంటనే స్పందించి ప్రొక్లెన్‌ల సహాయంతో రోడ్డుపక్కన ఉన్న చెత్తను తొలగించారు. దీంతో పాదచారులు, వాహనదారులు అనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విశాలాంధ్రకు, పంచాయతీ కార్యదర్శికి అభినందనలు తెలియజేశారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి : కవిటి గ్రామానికి చెందిన పొల్లాయి ఆనంద్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగా ఉండడంతో విషయాన్ని తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సంస్థ తరపున రూ. 8 వేలు, పండ్లు విశ్రాంత డి.ఎస్.పి ఎస్‌విపి ప్రసాదరావు, ఎస్ఐ కె.రాము చేతులమీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్ ఫౌండేషన్ దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్: ప్రతి సంవత్సరం జిల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా మొదటి విడతలు భాగంగా జిల్ ఫౌండేషన్ మరియు శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా బెహరా మనోవికాస్ కేంద్రంలో మానసిక వికాంగులకు 100 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిమెంట్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాపవరపు శీజు, డాడీ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రభాస్ సూర్య పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్ ఫౌండేషన్ సభ్యులు సత్య సాయి, సాయి, శివ ప్రసాద్, శేఖర్, వినోద్, మనోజ్, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి తిరువూరు వాసి విరాళం

విశాలాంధ్ర-రణస్థలం : కోటపాలేం గ్రామంలో వెలసిన శ్రీభద్రమహంకాలి అమ్మవారు ఆలయ అభివృద్ధికి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి చెందిన కలిశెట్టి రాంబాబు లక్ష రూపాయలు విరాళంగా స్థానిక సర్పంచ్ గొర్లె జగదీష్‌కి ఆలయ కమిటీ సమక్షంలో ఆదివారం విరాళం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుంకరి కిషోర్ కుమార్, చౌదరి రాము, ముఠా మేస్త్రి రమణ, మహంతి జోగినాయుడు, మహంతి భాస్కరరావు, పిన్నింటి శ్యామ్, మీసాల దుర్గారావు, మీసాల శంకర్, కరిమజ్జి కిరణ్, చౌదరి సురేష్, సుంకర సురేష్, ఆలయ ధర్మకర్త, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

108లో ప్రసవం

విశాలాంధ్ర-పాలకొండ: వీరఘట్టం నుంచి ప్రసవం కోసం జె. దుర్గ ప్రసవం కోసం 108 వాహనంలో పాలకొండ ఏరియా ఆసుపత్రికి వచ్చారు. అక్కడ ప్రసవం జరగక స్థానిక వైద్యులు శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేశారు. పాలకొండ ఆసుపత్రి నుంచి 108 వాహనంలో శ్రీకాకుళం తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది సహకారంతో పండంటి మగబిడ్డకు దుర్గ జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-సోంపేట : సీజనల్‌వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామీణ వైద్యులు అప్రమత్తంగా ఉంటూ రోగులకు సేవలందించాలని సోంపేటకు చెందిన స్మైల్ డెంటల్‌కేర్ ఆసుపత్రి వైద్యులు జ్యోతి బిసాయి, డాక్టర్ బాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం సోంపేటలో సోంపేట ఏరియా గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ వ్యాధులు, లక్షణాలు, తీసుకోవల్సిన జాగ్రత్తలు, గ్రామీణ వైద్యులు చేపట్టాల్సిన చర్యలు గూర్చి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పిఎంపి సభ్యులు సన్యాసి రావు, శ్రీనివాస్ పాణిగ్రాహి, మోహనరావు పట్నాయక్, బత్తుల షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ వ్యాధిపై అవగాహన అవసరం

- రిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసన్న కుమార్
- లైన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: మధుమేహ వ్యాధి ఒక జీవన విధానమని, ఈ వ్యాధి మన జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వంశపారంపర్యం గా సంక్రమిస్తూ ఉంటుందని దీనిపై పూర్తి అవగాహన ఉండాలని రిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్, ప్రముఖ ఆర్థో వైద్య నిపుణులు డాక్టర్ లుకలాపు ప్రసన్నకుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ వారు శ్రీకాకుళం పట్టణం రైతు బజార్ ఎదురుగా ఆదివారం ఉచిత మధుమేహ మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ వారిని అభినందించారు. మధుమేహం వ్యాధిగ్రస్తుల్ను చక్కనైన వ్యాయామం, ఆహార అలవాట్లతో పాటు మందులు వాడాలని లేకుంట్టే అన్ని శరీర భాగాల మీద దీని ప్రభావం పడుతుందని తెలిపారు. ఎం.డి, మధుమేహ వైద్య నిపుణులు నిపుణులు డాక్టర్ సత్య స్వరూప్ మాట్లాడుతూ మధుమేహ వ్యాధి నియంత్రణ ముఖ్యంగా వ్యాయామం, క్రమం తప్పకుండ మందులు వాడడం, ఆహారపు అలవాట్ల నియంత్రణ ద్వారా సాధ్యపడుతుందని అన్నారు. ఈ శిబిరంలో ఆయన 300 మందికి మధుమేహ పరీక్షలు జరిపి వైద్య సలహాలు, సూచనలు ఇచ్చి మందులు సూచించారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ద్వారా ప్రజోపయోయోగ సేవా కార్యక్రమాలను ఈ పట్టణంలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా చేపడుతున్నట్లు లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ జిల్లా అధ్యక్షులు కె.ఎన్.ఎస్.వి ప్రసాద్ (హారికా ప్రసాద్) వారికి తెలిపారు. ఉపాధ్యక్షులు వావిలపల్లి జగన్నాథ నాయుడు మాట్లాడుతు ఈ కార్యమంలో ఉచిత పరీక్షలు, చేసి వైద్య సహాయం అందించడానికి విచ్చేసిన డాక్టర్ సత్య స్వరూప్, డాక్టర్ లుకలాపు ప్రసన్నకుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ నటుకుల మోహన్, జోన్ చైర్మన్ డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, పొన్నాడ రవికుమార్ మాట్లాడారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాసరావు, శిల్లా మణి, తర్లాడ అప్పలనాయుడు,తిరుమల మెడికల్ సెంటర్ జి ఈశ్వరరావు, మురళి, శ్రీను, చిరంజీవి, మౌళి, డిలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు : స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్రంలో మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం బైజ్యూస్ కంపెనీ తో ఒప్పందం కుదుర్చుకున్నారని వారి ద్వారా నాణ్యమైన విద్యను అందించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆమదాలవలస మండలం తొగరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. తోగరం పంచాయతీ పరిధిలోని నారిపేట, దిబ్బలపేట గ్రామాలలో సుమారు 17.20 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి

శంకుస్థాపన చేశారు. అనంతరం తొగరం గ్రామంలో మనబడి నాడు నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు 70 లక్షల నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భవనాలు నిర్మాణం మరియు సుందరీకరణకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారి పేట, దిబ్బలపేట గ్రామాలకు డిసెంబర్ నెల ఆఖరికల్లా ప్రతి గడపకు జల జీవన్ మిషన్ ద్వారా నీరందిస్తామని ఆయన తెలియజేశారు. విద్యా వైద్యం సేద్యం ఈ రంగాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన అన్నారు తోగరం జూనియర్ కళాశాల అభివృద్ధికి నాడు నేడు ఫేజ్-2లో చేర్చమన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా సర్కారీ విద్యాలయాలు సరికొత్త సింగారింపులు నోచుకుంటున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ తమ్మినేని శారదమ్మ, జడ్పిటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, గురుగుబెల్లి సీలారావ్, మెట్ట ఆనందరావు, ఎన్ని చంద్రయ్య, చిలకలపల్లి సురేష్, టి.రామారావు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో వెట్టిచాకిరీ

- ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు హెచ్‌ఎం, వార్డెన్‌లు
- గాఢ నిద్రలో ఐటీడీఏ అధికారులు

విశాలాంధ్ర-నందిగాం: ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (జయపురం)లో నిబంధనలకు విరుద్ధంగా గిరిజన పిల్లల అమాయకత్వాన్ని అసరాగా తీసుకొని వార్డెన్ ప్రకాష్, హెచ్ ఎం శ్రీనివాస్ లు గొడ్డు చాకిరీ చేయిస్తున్నారు. ప్రశ్నించలేని పిల్లల్ని, చదువు నేర్పవలసిన గురువులు పనీ నేర్పిస్తున్నారు, ఎందుకని ప్రశ్నిస్తే మీరు మీ కొండల్లో బ్రతకండి లేదా ఐటీడీఏ లో ఫిర్యాదు చేసుకోండి అని వార్డెన్ దుర్భాషలాడుతున్నారని పిల్లలు బోరుమంటున్నారు. విద్యార్థుల చేత పూరీలు చేయించడం, మధ్యాహ్నం భోజనం టైం లో టీచర్ల ప్లేట్లు కడిగించడం,పెద్ద పెద్ద గుంతలు తవ్వించడం, చీపుర్లతో తుడిపించడంతోపాటు బాత్రూంలు కడిగిస్తున్నారు. పిల్లలకు నాసిరకం భోజనం, టీచర్లకు మాత్రం మెరుగైన భోజనం పెడుతున్నారు. తల్లిదండ్రులు నిరక్షరాశులు వల్ల అటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక, ఇటు గురువుల్ని వ్యతిరేకించలేక మధ్యలో ఏం చేయాలో తెలియక విద్యార్థులు సతమతమవుతున్నారు, 9వ తరగతి

విద్యార్థులచే, ప్రతిరోజు నానా చాకిరీ చేయిస్తున్నారని వారు బోరుమంటున్నారు. ఇకనైనా మమ్మల్ని రక్షించండంటూ సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా హెచ్‌ఎం శ్రీనివాస్ వార్డెన్ ప్రకాశం చర్యలు తీసుకోవాలని, ఐటీడీఏ అధికారులు గాఢ నిద్ర మేల్కొని, హాస్టల్ వెంటనే సందర్శించి, బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

ఘనంగా కాళీమాత ఆలయ వార్షికోత్సవం



విశాలాంధ్ర - కవిటీ : మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో కాళీమాత ఆలయ 28వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజాము నుండి అర్చకులు తెప్పల అప్పారావుచే అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న దాన కార్యక్రమం ఆలయ కమిటీ వారు చేపట్టారు. ఉద్దానం కళాకారులచే 24 గంటల అఖండ నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దాన ప్రాంతంలో ఉండే కళాకారులు పాల్గొన్నారు.

విప్లవ శివంగి భగత్ సింగ్ : విగ్రహ శంకుస్థాపనలో సర్పంచ్

విశాలాంధ్ర-పొందూరు : తెల్ల దొరల గుండెల్లో గుబులు పుట్టించిన,భారత స్వతంత్ర ఉద్యమ పోరాట యోధుడు విప్లవ పులిబిడ్డ భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతరానికి ఆదర్శమని పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి అన్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలో గల ఏఎఫ్ కేకే సంఘంవద్ద భగత్ సింగ్ విద్యార్థి విభాగ సభ్యులు సమక్షంలో జరిగే విగ్రహ సంకుస్థాపన కార్యక్రమంలో భాగంగాఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ పిన్నవయసులోని ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు జల్లి ప్రజలకు చైతన్య పరిచారన్నారు. నీతి నిజాయితీ పోరాటం ఉద్యమ వెల్లువై సాగిన జన ప్రస్థానాన్ని ఉత్తేజ పరుస్తూ రాజీలేని పోరాటంతో భగత్ సింగ్ చురుకైనపోరాటాల పులిబిడ్డడగానిలిచారన్నారు. ఉద్యమ విరుల్లో విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాలు ఇచ్చిన వీరుని పేరు వింటేనే నరాల్లో నెత్తురు హై స్పీడ్ తో ప్రవహిస్తుందన్నారు. ఆశయాల సాధనలో అసువుల బాసిన అమరవీరుని శంకుస్థాపనకు నాకు అవకాశం ఇచ్చిన భగత్ సింగ్ విద్యార్థి సంఘానికి ధన్యవాదాలు చెప్పారు. ముందుగా మేజర్ పంచాయితీ సర్పంచ్ రేగిడి లక్ష్మి, ఈవో జనార్ధన రావు,రేగిడి గవర రాజు, రాంబిల్లి శంకర్రావు, భగత్ సింగ్ విద్యార్థి ప్రతినిధులు జార్జాపు గణేష్, మొఖర రమేష్, టోంపల జగదీష్, ఆకాష్, బొద్దాన సురేష్, కోరాడ కృష్ణలు భగత్ సింగ్ ఆశయాలను కొనియాడుతూ హెూరెత్తిన విప్లవ నినాదాలు చేశారు. గ్రామ ప్రజలు వర్తక వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రంలో ట్రాఫిక్‌తో భక్తుల ఇబ్బందులు

విశాలాంధ్ర-జలుమూరు : మండలం శ్రీ ముఖలింగంలో కార్తీక మాసంలో భక్తులు పెద్దసంఖ్యలో వస్తారు. కిలోమీటర్ వరకు రోడ్డు ఇరుకుగా ఉన్నందున వెళ్లి వచ్చి పోయే వాహనాలు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. దీనివలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. సరైన సిబ్బంది లేక ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందని భక్తులు వాపోతున్నారు.

అందరూ ఆరోగ్యంగా ఉన్నారు

- నిరంతర వైద్యబృందాల పర్యవేక్షణలో విద్యార్థులు
- డిఎంహెచ్ఓ డా.బి.మీనాక్షి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: అస్వస్థతకు గురైన ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటి విద్యార్థుల ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.మీనాక్షి తెలిపారు. నవంబర్ 4న వాంతులు, కడుపునొప్పితో 82 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, వారిలో ఒకరిని ఆసుపత్రికి తరలించగా, ఆరోగ్యం కుదుటపడి డిశ్చార్జ్ అయ్యారని అన్నారు. అలాగే మందులతో మరో 42 మంది విద్యార్థుల ఆరోగ్యం కుదుటపడిందని తెలిపారు. 5వ తేదీ నాటికి మొత్తం 64 మంది విద్యార్థులు ఉండగా అందులో కొత్తగా 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. వారిలో ఇద్దరు విద్యార్థులకు ఆస్తమా ఉండటంతో వారిని, మరో ఏడుగురు కడుపునొప్పితో బాధపడుతుండటంతో 9 మందిని ఆసుపత్రికి తరలించామని, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ట్రిపుల్ ఐటీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులను అనునిత్యం వైద్యులు, వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేస్తున్నారని ఆమె వివరించారు.

24గం.లు ఒక వైద్యుడు, ఒక ఈఓ, ఇద్దరు సూపర్ వైజర్లు, ఇద్దరు ఏ.ఎన్. ఎంలు, ఒక ఆశా వర్కర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం మెరుగ్గానే ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆదివారం 114మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేశామని, అందరూ ఆరోగ్యంగానే ఉన్నారని అన్నారు. ఆదివారం నిర్వహించిన పరీక్షల్లో ఆరు కేసులు నమోదయ్యాయని, అయితే ప్రస్తుతం వారి ఆరోగ్యం కూడా బాగానే ఉందని ఆమె చెప్పారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం కుదుట పడిందని, విద్యార్థులు, తల్లితండ్రులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని ఆమె ఈ సందర్భంగా వివరించారు.

వైద్య సేవలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-జలుమూరు : మారుమూల గ్రామాల్లోని ప్రజలకు సేవలందించడమే ఫ్యామిలీ ఫిజీషియన్ లక్ష్యమని, వీటిని వినియోగించుకోవాలని టెక్కలి డిప్యూటి డీఎంహెచ్, శ్రీకాకుళం జిల్లా ఎఫ్పిసి నోడల్ అధికారి డాక్టర్ లక్ష్మి తులసి అన్నారు. జలుమూరు మండలం రాణ గ్రామంలో నిర్వహిస్తున్న ట్రయల్ రన్ 104 ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు పిహెచ్సి వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఉన్నారు.

సిరిమానోత్సవం ఏర్పాట్లకు శ్రీకారం

విశాలాంధ్ర-పోలాకి : వచ్చే యాడాదిలో నిర్వహించనున్న భువనేశ్వరి దేవి గ్రామ దేవత సిరిమానోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు శ్రీకారం చుట్టినట్లు సర్పంచ్ బి నూకరాజు తెలిపారు. ఆదివారం ప్రియాగ్రహారం శ్రీ త్రిపురాంతక విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన గ్రామస్తుల సమావేశంలో మాట్లాడారు. గత 10 సంవత్సరాల క్రితం నిర్వహించిన గ్రామ దేవత భువనేశ్వరి దేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో 2023సంవత్సరంలో ఘనంగా నిర్వహించుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామస్తులు ఐక్యమత్యంగా నిర్వహించబోయే గ్రామదేవత పండగలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ సర్పంచ్ లావేటి కృష్ణారావు మాట్లాడుతూ జరగబోయే సినిమానోత్సవం కార్యక్రమాలలో లోపాలు లేకుండా

అన్ని ఏర్పాట్లు చేయుటకు యువకులను కోరారు. దిగ్విజయంగా నిర్వహించ బోయే ఉత్సవాలు ఏర్పాట్లకు కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామదేవత ఉత్సవాలలో జరిగే సినిమానోత్సవం కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు కృషి చేస్తామని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దు అప్పయ్య దుబ్బ కోటేశ్వరరావు పంచాయతీ ముఖ్య సలహాదారుడు గుజ్జల తవిటయ్య తియ్యాల కిరణ్‌కుమార్ కోరాడ పెంటయ్య గొండ రమేష్ తుంగాన రాజు రమణ పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఆర్టీసీ బస్ షెల్టర్

విశాలాంధ్ర-జలుమూరు : మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ప్రయాణికుల కోసం నిర్మించిన ఆర్టీసీ బస్సు షెల్టర్ నిరుపయోగంగా ఉంది . సుమారు 25 ఏళ్ల క్రితం నిర్మించిన బస్‌షెల్టర్ శిథిలావస్థకు చేరుకోవడంతో నిరుపయోగంగా మిగిలి పోయింది. బస్సు షెల్టర్లో పశువులు కట్టడంతో ప్రయాణికుల అక్కడికి చేరడం మానేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్ షెల్టర్కు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆలోచనా విధానమే అభివృద్ధి వైపు నడిపిస్తుంది

విశాలాంధ్ర-పోలాకి : మనిషి జీవన విధానములో తన ఆలోచన విధానమే అభివృద్ధి వైపు పయనిస్తుందని చింతాడపేట శ్రీరామయోగి ఆశ్రమం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు డాక్టర్ కరుకోల అనంతరావు అన్నారు. ఆదివారం బెలమరలో జరిగిన ఓం శాంతి శివపర మహాత్మ జ్ఞాన సత్సంగ కార్యక్రమంలో మాట్లాడారు. కోర్కెలు కల్పితాలు లాంటివని దూరంగా ఉంటే పరమాత్ముని కృప పొందవచ్చు అన్నారు. ఆడంబరాలకు ఆకర్షతు లు కాకూడదని పేదవారు తక్కువ వారు అనే భేదం లేకుండా ఉంటే మోక్షం కలుగుతుందని అన్నారు. సత్సంగాల ద్వారా ఎన్నో అద్భుతాలు సాధించవచ్చు అన్నారు. బ్రహ్మా కుమారీస్ సేవకులు ఓంశాంతి బి.కె గద్దయ్య మాట్లాడుతూ ప్రేమ త్యాగం గొప్పవని పరమాత్ముని ప్రేమతోనే అన్ని సాధ్యమవుతాయన్నారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో జరిగిన సత్సంగ కార్యక్రమానికి గాతలవలస ప్రియాగ్రహారం పాలవలస వంటి గ్రామాల నుంచి భక్తులతోపాటు బ్రహ్మకుమారిస్ బికే జోష్న, బికే రాధాబాయి తిరుపతి పలువురు సేవకులు హాజరయ్యారు.

వనభోజనం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : కార్తీక మాసం సందర్భంగా బైపల్లి సమీపంలో గల ఉసిరి చెట్టు క్రింద మహిళలు ఆదివారం వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. ఉసిరి చెట్టు క్రింద వనభోజనం చేయడంవలన మనకు అన్నివిధాలుగా మంచి జరుగుతుందన పెద్దలు చెప్పారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

వైఎస్ విగ్రహానికి ఘన నివాళి

విశాలాంధ్ర-పాలకొండ : పట్టణ కార్గిల్ జంక్షన్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్ వై. రాధాకుమారి ఆదివారం ఘన నివాళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి నేటికి ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా కార్గిల్ కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. భవిష్యత్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ సీఎంగా చేసే విధంగా మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రౌతు హనుమంతురావు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ఏఐఏఆర్ఎల్ఏ మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పలాస : వచ్చే ఏడాది కలకత్తాలో జరగబోయే ఎఐఎఆర్ఎల్ఏ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు అన్నారు. ఆదివారం పలాసలో సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిధిగా ఎం.మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బిహార్‌లో జరగబోయే 11వ సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. దేశంలో పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, కార్మిక, వ్యవసాయ రంగాలను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో వైసీపీ పార్టీ అభివృద్ధిలేని సంక్షేమపాలన అందిస్తుందని, ఇది స్థిరత్వమైన పరిపాలన కాదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సన్యాసిరావు, మద్దిల రామారావు, నాగేశ్వర రావు, శ్రీను, గోవింద్, దుశ్యంత్, తులసమ్మలు పాల్గొన్నారు.

ఫన్షనర్ల పొదుపు పత్రాలు అందించండి

విశాలాంధ్ర-ఆమదలవలస: ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు వారి పొదుపు వివరాలు, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు పొందే సర్టిఫికెట్లను స్థానిక ట్రెజరీ కార్యాలయం ఆముదాలవలసకు నవంబర్ 15లోగా నిజప్రతిని అందించాలని ఎస్ టి ఓ ఆముదాలవలస వారి సూచనల మేరకు తెలియజేయడం జరిగిందని పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సురవరపు సిమ్మి నాయుడు, బొడ్డేపల్లి జనార్దన్ రావు, అధ్యక్షులు బొడ్డేపల్లి మోహన్ రావు, కోశాధికారి హెచ్ వి సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. ప్రతి ఒక్కరు ఈ 15లోగా వారి వారి ధృవీకరణ పత్రాలు జిరాక్స్ కాపీలను ట్రెజరీ కార్యాలయానికి అందించాలని ఆ ప్రకటనలో కోరారు.

ఘనంగా విశ్వశాంతి గీతా మహా యజ్ఞం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని దూగానపుట్టుగ గ్రామంలో గల గీతా మందిరం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి త్రయోదశి సందర్భంగా విశ్వశాంతి గీతా మహా యజ్ఞం చేపట్టారు. ఈమేరకు ఆదివారం గీతా ప్రచారకులు మందస మండలం కృష్ణాపురం గ్రామం కు చెందిన ఆధ్యాత్మిక గురువు లోక్నాథ్ పాణి గ్రాహి పర్యవేక్షణలో దూగానపుట్టుగ సర్పంచ్ దూగాన భద్రాచలం రాజేశ్వరి దంపతులచే విశ్వశాంతి గీతా మహా యజ్ఞం చేపట్టారు. మూడు

రోజులపాటు చేపట్టే ఈ కార్యక్రమంలో మంగళవారం ఉదయం 8 గంటలకు పూర్ణాహుతితో సమాప్తమవుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవభారత నిర్మాత నెహ్రూ

లయన్స్ క్లబ్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు హారిక ప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నవ భారతావని నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడు జవహర్ లాల్ నెహ్రూ అని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ జిల్లా అధ్యక్షులు హారిక ప్రసాద్ అన్నారు. నగరంలోని హడ్కో కాలనీ పార్కులో ఉన్న గ్రంథాలయంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో దేశభక్తి గీతాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భం గా హారిక ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా చిన్నారుల్లోని నిగూఢమైన ప్రతిభను వెలికి తీయవచ్చు అని తెలిపారు. నేటి ఆధునిక యుగంలో చిన్నారులు ఎక్కువగా సెల్ ఫోన్లకే పరిమితమైపోతున్నారని ఇది ఎంత మాత్రం మంచిదికాదని తెలిపారు. చదువుతో పాటు సంగీతం, డాన్స్, కవితలు వంటి వాటి పై కూడా చిన్నారులు ఆసక్తి చూపేలా ప్రోత్సహించా లన్నారు. ప్రొఫెసర్ నిక్కు అప్పన్న మాట్లాడుతూ పుస్తకాలు ఉంటే సంపద ఉన్నట్లేనని, పుస్తక పఠనం ద్వారా జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ విష్ణుమూర్తి, గ్రంథాలయ అధికారి ఉగ్రసేన్, బాలకథా నిలయం వ్యవస్థాపకులు ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు రవి, రవితేజ తదితరులు పాల్గొన్నారు. చిన్నారి మేఘన ఆలపించిన దేశభక్తి గీతాలు పలువురుని ఆకట్టుకున్నాయి.

లోపం ఎక్కడుందో సరిచేస్తా : ఆర్జీయూ కేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేసీ రెడ్డి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీకాకుళం ఐటి క్యాంపస్లో విద్యార్థులు అనారోగ్యం పాల్పడిన విషయంలో జరిగిన తప్పును సరి చేసేలా చర్యలు తీసుకుంటామని లోపం ఎక్కడుందో? వెతుకుతామని ఆర్జీయూకేటీ ఛాన్సర్ ప్రొఫెసర్ కెసి రెడ్డి అన్నారు. ఇక్కడి ట్రిపుల్ ఐటి క్యాంపస్ ను ఆయన ఆదివారం సందర్శించారు. ఇక్కడి క్యాంపస్లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి ధైర్యాన్ని నింపారు. ఈ సంఘటనకు సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. విద్యార్థులు ఆరోగ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని ఈ విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. అక్కడమిక్ క్యాలెండర్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపస్ లో 10 నుంచి 20 బెడ్లు ఉండేలా తాత్కాలికంగా ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. క్యాంపస్లో మరో వైద్యున్ని అలాగే వైద్య సిబ్బందిని నియమిస్తామన్నారు. అవసరమైతే మెనూలో కూడా మార్పులు తీసుకొస్తామని చెప్పారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన

మందులను పంపిణీ చేస్తామన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన రోజున ఇక్కడ క్యాంపస్ ను తాను సందర్శించినప్పటికి ఈ విషయం తన దృష్టికి రాలేదన్నారు. ఇక్కడ సమాచారం లోపం ఉన్నట్లు గుర్తించామని, నిర్వహణ లోపాలను సరిదిద్దుతామని చెప్పారు. కొద్దిరోజుల్లో లోపాలను సరిచేసి ఈ క్యాంపస్ సజావుగా నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పదిమంది విద్యార్థులను ఆయన పరామర్శించారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వర్ రావు, ఓఎస్డి ప్రొఫెసర్ ఎల్ డి సుధాకర్ బాబు, ఏవో సత్యనారాయణ, మోహన్ కృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

చల్లవానిపేటలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-జలుమూరు: మండలం చల్లవానిపేట గ్రామంలో ఆదివారం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ వినోద్ , డాక్టర్ మనీషా, డాక్టర్ దేవితలు పాల్గొని 240 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ట్రస్ట్ చైర్మన్ పి త్రినాధరావు, కన్వీనర్ ఏ యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంకల్ప యాత్ర రాజకీయాల్లో చారిత్రాత్మకం

విశాలాంధ్ర-హిరమండలం: రాష్ట్ర రాజకీయాల్లో ప్రజా సంకల్ప యాత్ర ను సీఎం వై ఎస్ జగన్మోహనరెడ్డి నిర్వహించి ఐదేళ్ల అయిన సందర్భంగా ఆదివారం వైస్సార్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు హిరమండలం తహసీల్దార్ కార్యాలయంనకు వెళ్లే మార్గంలోని దివంగత మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహనికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ మండలఅధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసి ఎస్ అధ్యక్షులు ఎవి సురేష్‌లు మాట్లాడుతు సీఎం వైఎస్ జగన్మోహన రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఆదరించా రని ఎన్ని ఒడిదుకులు వచ్చినా ఒంటరిగా పోరాడి పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మళ్ళీ రాష్ట్ర ముఖ్య మంత్రి జగనన్నేనని తెలియజేశారు. పాతపట్నం నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరూ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాయకత్వం

కోరుకుంటున్నారని వైస్సార్సీపీ నాయకులు ఆమె వల్లే ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సర్పంచ్‌లుగా గెలుపొందరని ఆమెకు విశ్వాసంగా ఉండి అత్యధిక మెజారిటీతో మళ్ళీ ఎమ్మెల్యే శాంతిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దేవుడల సుందరమ్మ, పోలయ్య, ఉపసర్పంచ్ వి బాల రాజు, బూర లచ్చయ్య, మీసాల రామారావు, వి చిన్నారావు, మీసాల శంకర్‌రావు, వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు వారణాసి సోమేశ్, నక్క అనంద్, గొర్లె సురేష్, వై తవిటయ్య తదితరులు ఉన్నారు.

సమాజాన్ని తీర్చిదిద్దడంలో గ్రంథాలయ పాత్ర కీలకం

విశాలాంధ్ర-సోంపేట : సమాజంలో అన్ని వర్గాల ప్రజలను తీర్చిదిద్దడంలో గ్రంథాలయం పాత్ర ఎంతో కీలకమైనదని ఈ మండలం బారువ గ్రంథాలయాధికారి ధర్మారావు, ఉపసర్పంచ్ పెద్దింటి రాజు, ఎంపిటిసి సభ్యురాలు మద్ది సునీత పేర్కొన్నారు. శాఖా గ్రంథాలయంలో మొదటి ఆదివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపెద్దలు, ప్రముఖులు హాజరై భావితరాలకు గ్రంథాలయం మార్గదర్శకంగా ఉంటుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు గ్రంథాలయం ఎంతగానో



తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో రవి, రామకృష్ణ, ప్రశాంత్, నవీన్‌కుమార్ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాధికారిగా ధర్మారావు : బారువ శాఖా గ్రంథాలయాధికారిగా ఎం.ధర్మారావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గార మండలం శ్రీకూర్మం నుంచి డెప్యుటేషన్‌పై బారువలో చేరినట్లు తెలిపారు.

ప్రజా సంకల్ప యాత్రకు నేటికి ఐదేళ్లు



విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రకు నేటికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వైయస్సార్ జంక్షన్‌లో దివంగత ముఖ్యమంత్రి వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి కృపారాన్ని మాట్లాడుతూ అవినీతిలేని పాలన చేపడుతూ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేని విధంగా పాలన కొనసాగిస్తున్నారని, ప్రతిపక్షాలు ఏం చేయాలో తోచక ప్రతి పథకానికి తూట్లు పొడిచేలాగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి, వైజాగ్‌లో రాజధాని ఏర్పాటుకు తెలుగుదేశం ప్రభుత్వం అడ్డు తగులుతోందని ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందడం టిడిపి నాయకులకు నచ్చేటట్టు లేదని వీరికి ప్రజల సరైన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టెక్కలి ఇంఛార్జి దువ్వాడ. శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ సుజాతమ్మ, ఎంపీపీ సరోజినీమ్మ, సంత బొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంత రెడ్డి, జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు మంజు ,మండల పార్టీ అధ్యక్షుడు హరి, పలువురు పి.ఏ. సి.ఎస్, అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు డైరెక్టర్స్,వైస్ ఎంపీపీలు పలువురు నేతలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.